## క్లుప్తంగా

### ఓంకారేశ్వరుడికి కలెక్టర్ దంపతుల పూజలు



తీర్థ ప్రసాదం స్వీకరిస్తున్న కలెక్టర్ దంపతులు

**కోహీర్(జహీరాబాద్):** కోహీర్ పట్టణంలోని సుప్రసిద్ధ ఓంకారేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం కలెక్టర్ శరత్ దంపతులు దర్శించుకున్నారు. శ్రావణమాస ఉత్సవాలను పురస్కరించుకుని భాగీరథ నాగభూషణ దీక్షితులు సుహృద్భావ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంస్థ సభ్యులు కలెక్టర్ దంపతులను సన్మానించారు. వేద పండితుడు దక్షిణామూర్తి దీక్షితుల చేతుల మీదుగా తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందారు.

### 'అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లో చేరికలు'

**నారాయణఖేడ్:** అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిని చూసే వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ క్యాంపు కార్యాలయంలో సోమవారం సిర్గాపూర్ మండలం కడ్పల్, సుల్తానాబాద్, పోట్‌పల్లి, సంగెం గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సిర్గాపూర్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మాధవరావు, పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరావు, నాయకులు నాగేందర్, అశోక్ రావు, రాజు, పండరి పాల్గొన్నారు.

**'హ్యాట్రిక్ విజయం సాధిస్తా'**

**కల్హేర్(నారాయణఖేడ్):** సీఎం కేసీఆర్, ప్రజల ఆశీర్వాదంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధిస్తానని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సిర్గాపూర్ మండలంలోని కడ్పల్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్, నిజాంపేట మండలం మునిగేపల్లికు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. జెడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సంగారెడ్డి, నాయకులు నవాబ్‌పటేల్, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

### లింగాయత్‌లకు సీట్లు కేటాయించాలి

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** లింగాయత్లకు వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని రాష్ట్ర లింగాయత్ లింగబలిజ సంఘం గౌరవ అధ్యక్షుడు పట్లోళ్ల సంగమేశ్వర్‌పాటిల్ అన్నారు. సోమవారం లింగాయత్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గంలో 30 వేల పైచిలుకు లింగాయత్‌లు ఉన్నారన్నారు. సంగారెడ్డి నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకు కేటాయించాలని కోరారు. మంజీరా రైతు సమన్వయ అధ్యక్షులు పృథ్వీరాజ్, చరణ్ ప్రసాద్ సన్‌సెట్టి, వీరన్న, అశోక్, బస్వరాజ్ మల్లికార్జున్ మహేష్ నాగన్న పాల్గొన్నారు.

### సముచితస్థానం కల్పిస్తాం

**జహీరాబాద్:** బీఆర్‌ఎస్‌లో చేరినవారికి సముచితస్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండలంలోని పర్వతాపూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ మల్లన్న, ఉపసర్పంచ్ వెంకన్నలతో పాటు పలువురు వార్డుసభ్యులు, గ్రామస్తులు జైపాల్, మాణిక్, అశోక్, బక్కన్న, సీతాబాయి, పెంటన్న, రమేష్, ఎల్లప్ప, నాగరాజు, రత్నయ్య, అంజన్న, సుందర్‌రాజ్, సత్యానందం, దేవన్న, లాజర్, బుజ్జమ్మకు ఎమ్మెల్యే మాణిక్‌రావు కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్, నాయకులు సురేష్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

### మందుబాబులకు జరిమానా

**పటాన్‌చెరు టౌన్:** డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత శని, ఆదివారాల్లో నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో 22 మందిని అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. పట్టుబడిన వాహనదారులను సోమవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 14మందికి ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున, ఆరుగురికి రూ.3 వేలు, మరో ఇద్దరికి రూ.5 వేల చొప్పన జరిమానా విధించినట్లు తెలిపారు.

### సీట్లు కేటాయించాలి

**సంగారెడ్డి అర్బన్:** జనాభా ప్రతిపాదికన కురుమలకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని కోరుతూ కురుమ సంఘం యువత విభాగం ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని దొడ్డి కొమరయ్య విగ్రహం ఎదుట సోమవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో యువత విభాగం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ బీఆర్‌ఎస్‌దే విజయం

- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం(పటాన్‌చెరు):** రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్‌ఎస్ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్ పరిధిలో మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డితో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు పుష్పనగేష్, సింధుఆదర్శ్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య పాల్గొన్నారు.

**త్వరలో వ్యవసాయ మార్కెట్‌లో నూతన దుకాణాల సముదాయం**

**పటాన్‌చెరు టౌన్:** పటాన్‌చెరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.20.46 కోట్ల అంచనా వ్యయంతో 160 దుకాణాల సముదాయాన్ని నిర్మించనున్నట్టు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో రైతులకు, వ్యాపారస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

- బస్‌పాసులు పంపిణీ

**రామచంద్రాపురం(పటాన్‌చెరు):** ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం బీహెచ్‌ఈఎల్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు తన సొంత నిధులతో ఉచితంగా బస్‌పాసులను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**గులాబీమయంగా ఇంద్రేశం**

**పటాన్‌చెరు:** ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం ఇంద్రేశం పీఎస్ ఆర్, ఆర్కేవస్ కాలనీలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామన్నారు. అనంతరం సాయివైభవ్ కాలనీలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. సర్పంచ్ నర్సింహులు, సీనియర్ నాయకులు బండి శంకర్, అంతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివారెడ్డి, మెరాజ్‌ఖాన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# 'చింతా' సమక్షంలో చేరికలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** సంగారెడ్డికి చెందిన యూత్ కాంగ్రెస్ చెందిన యువకులు బీఆర్‌ఎస్ సెల్ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ ఈఈఇ చైర్మన్ విజేందర్‌రెడ్డి, నక్క నాగరాజుగౌడ్, రషీద్, సొహెల్, శ్రీకాంత్, ప్రభుగారి నాగరాజ్ , విఠల్, మసూద్ పాల్గొన్నారు.

**రేషన్‌డీలర్లు, లారీఓనర్ల మద్దతు**

**సదాశివపేట(సంగారెడ్డి):** సంగారెడ్డి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను పట్టణ, మండల రేషన్‌డీలర్లు, లారీఓనర్లు సోమవారం కలిసి మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చీలమల్లన్న, పట్టణ, మండల రేషన్‌డీలర్లు కాలిగే బసంతప్ప, శ్రీనివాస్, బస్వరాజ్, నల్లసత్యం గౌడ్, అన్నిశెట్టి మల్లేశం, లారీఓనర్లు గొంగ్లూర్ ప్రభు, మంతురి అనిల్‌రెడ్డి, లియాకత్, హాజీ, జుబేర్, అంజద్, వహీద్‌బై, హైమద్ పాల్గొన్నారు.



సదాశివపేట: చింతా ప్రభాకర్‌తో లారీఓనర్లు

**బీఎస్పీ ఆధ్వర్యంలో...**

**సదాశివపేట(సంగారెడ్డి):** సదాశివపేట, కోండాపూర్ మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన బీఎస్పీ రాష్ట్ర నాయకుడు తలారీ నర్సింహులు మాజీ సర్పంచ్ వెంగళదాస్, మాణిక్య ప్రభుల ఆధ్వర్యంలో పలువురు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మారేపల్లి బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు అంజిరెడ్డి, వార్డుమెంబర్లు నర్సింహులు, కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ యాదయ్య, మాజీ సర్పంచ్ సుధీర్, ఉపసర్పంచ్ అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంగారెడ్డి మున్సిపాలిటీ: పార్టీలో చేరిన వారితో చింతా ప్రభాకర్

# నీలం మధును గెలిపించుకుంటాం

- ముదిరాజ్ సంఘం సభ్యుల ఏకగ్రీవ తీర్మానం

**పటాన్‌చెరు టౌన్:** బీసీ సబ్బండ వర్గాల నేత నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపుతామని బొల్లారం మున్సిపాలిటీ, నాల్తూర్‌కు చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు. బొల్లారం మున్సిపాలిటీకి చెందిన మాజీ సర్పంచ్ మన్నె స్వామి ముదిరాజ్, నల్తూర్ గ్రామపంచాయతీ కొర్లకుంట ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘ సభ్యులు సోమవారం చిట్కుల్ గ్రామంలో ఏకగ్రీవ తీర్మానం నీలం మధును సన్మానించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఇది ఒక గ్రామం మున్సిపాలిటీలకే పరిమితం కాకుండా జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు న్యాయం జరిగే వరకూ ఏకగ్రీవ తీర్మానాలు చేసి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మన్నె రాములు, తలారి కృష్ణ, రవీందర్, రమేష్, చెన్న య్య, నారబోయిన శ్రీనివాస్, మహేష్, శ్రీశైలం, పర్వతాలు, గోపాల్, సత్తయ్య, నాగేష్, సుధాకర్, రాజు, నర్సింలు, స్వామి, నరసింహ, శ్రీనివాస్, వెంకటేశ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



నీలం మధుతో ముదిరాజ్ సంఘం నాయకులు

# అధికారుల నిర్లక్ష్యంపై సభ్యుల ఆగ్రహం

- నష్టపరిహారం చెల్లింపులో జాప్యంపై నిలదీత
- వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

**కోహీర్(జహీరాబాద్):** ఎంపీపీ మాధవి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశం వాడీవేడిగా కొనసాగింది. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కోసం సేకరించిన భూమికి నష్టపరిహారం చెల్లింపులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండలంలోని వెంకటాపూర్ సర్పంచ్ రాజశేఖర్ మండిపడ్డారు. పట్టాపాసు పుస్తకంలో ఉన్న భూమికి బదులుగా కేవలం కాస్తు చేసిన భూమికి మాత్రమే పరిహారం చెల్లిస్తామనడం సరికాదన్నారు. భూమి సర్వేలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకుని పట్టేదారు పాసు పుస్తకంలో ఉన్న పూర్తి భూమికి పరిహారం చెల్లింపు కోసం చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. మండలంలోని దిగ్వాల్ గ్రామ శివారులోని 50 ఏళ్లకు పైగా అనుభవిస్తున్న భూమికి కేవలం ఫారెస్టు అధికారులు అడ్డుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని, రైతులు రైతుబీమా, రైతుబంధు పొందలేకపోతున్నారని.. పట్టాదారు పాసు పుస్తకాలు ఉన్నప్పటికీ ఉపయోగంలేకుండా పోతోందని ఎంపీటీసీ బక్కారెడ్డి వాపోయారు. కోహీర్ పట్టణంలోని బాలుర వసతి గృహం స్థలం ఆక్రమణకు ఉగరవుతోందని సంక్షేమ అధికారి వెంకటేశం తెలిపారు. ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరైనా సర్వే చేయకపోవడంతో పనులు చేపట్టలేకపోతున్నామన్నారు. సమావేశంలో ఎంపీడీఓ సుజాతనాయక్, ఎంఈఓ శంకర్, ఆర్ఐ సత్యనారాయణ, ఈఓపీఆర్డీ పాండు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సభ్యుడు

### వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

**నారాయణఖేడ్:** పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వచ్చేనెల 3వ తేదీన హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న పద్మశాలి శంఖారావం సభ వాల్‌పోస్టర్‌ను సోమవారం నారాయణఖేడ్‌లోని మార్కండేయ భవన్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాకం మల్లేశం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక పద్మశాలి సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

### రాఖీ పండుగకు ప్రత్యేక బస్సులు

**నారాయణఖేడ్:** ఆర్టీసీ డిప్యూటీ రీజియన్ మేనేజర్ దైవాదీనం ఆదేశాల మేరకు రక్షాబంధన్‌ను పురస్కరించుకొని ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు ఖేడ్ ఆర్టీసీ డిపో నుంచి 15 ప్రత్యేక బస్సుల సౌకర్యం కల్పించనున్నట్టు ఆర్టీసీ డీఎం మల్లేశయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖేడ్ నుంచి సంగారెడ్డి, పటాన్‌చెరు, లింగంపల్లి, సికింద్రాబాద్‌ల మధ్య ఆయా ప్రత్యేక బస్సుల సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### విద్యుత్ అమరవీరులకు నివాళి

**సదాశివపేట(సంగారెడ్డి):** విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో 2000ఆగస్టు 28న బషీర్‌బాగ్ పోలీసుల కాల్పుల్లో అమరలైన విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి, రామకృష్ణల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, విద్యుత్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లో భారీర్యాలీ నిర్వహించగా అప్పటి ప్రభుత్వం పోలీస్ కాల్పులు జరపగా ముగ్గురు అమరులయ్యారన్నారు. ఆ పోరాట స్ఫూర్తి ద్వారా ఉచిత విద్యుత్ నినాదం వచ్చిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశం, ఖయ్యూ, ఆనంద్, రజనీకాంత్, అనిల్, శ్రీశైలం పాల్గొన్నారు.

### బోరుమోటారు ప్రారంభం

**జిన్నారం(పటాన్‌చెరు):** నియోజకవర్గంలో ఎక్కడ సమస్య ఉన్నా స్పందించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పటాన్‌చెరు కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని దాచారం గ్రామంలో నీటి సమస్య ఉందని ఇటీవల స్థానికులు కాటాను కోరగా స్పందించి కాటా శ్రీనివాస్‌గౌడ్ తన సొంత నిధులతో సోమవారం బోరుమోటారు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బోరుమోటారును వేయించిన కాటా శ్రీనివాస్‌గౌడ్ స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ, వైస్‌ఎంపీపీ గంగు రమేష్, నాయకులు అర్జున్, రాజుగౌడ్, శ్రీనివాస్, రాజు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

### 'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం'



పార్టీ కండువాలు కప్పుతున్న సురేశ్‌షెట్కార్

**నారాయణఖేడ్:** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మాజీ ఎంపీ, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు సురేశ్ షెట్కార్ తెలిపారు. పెద్దశంకరంపేట మండలంలోని మల్కాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు హన్మంతు, దుర్గయ్య, లక్ష్మయ్య, తుకారాం గౌడ్, షాదుల్, అశోక్, కృష్ణ, నితిన్, గుండయ్య, అంబదాస్, విష్ణువర్ధన్ తదితరులు తమ అనుచరులతో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాయిని మధు, ప్రధాన కార్యదర్శి జనార్దన్ ఆధ్వర్యంలో సోమవారం సురేశ్‌షెట్కార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి సురేశ్‌షెట్కార్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు తాహెర్ అలీ, సాయిలుపటేల్, సుభాష్ పటేల్, బస్వరాజ్, గంగయ్యస్వామి, సాయిలు సంగమేశ్వర్, పాల్గొన్నారు.

**శాస్త్రవేత్తకు సన్మానం**

వంగ్దాల్‌కు చెందిన స్పేస్ ఆర్గనైజేషన్ జూనియర్ శాస్త్రవేత్త ప్రవీణ్ సూర్యవంశీపాటిల్‌ను సురేశ్ షెట్కార్ తన నివాసంలో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఖేడ్ ప్రాంతానికి చెందిన శాస్త్రవేత్తగా ఎదగడం ఈ ప్రాంతానికి గర్వకారణమని అభినందించారు.

### పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి



విద్యార్థులతో నాయకులు

**పటాన్‌చెరు టౌన్:** పేద విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యమని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సౌజన్యంతో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సోమవారం ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆండాలు, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్ పాల్గొన్నారు.



### బీటీ రోడ్డు పనులు ప్రారంభం



బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు, కాంట్రాక్టర్

సాక్షి ఎఫెక్ట్

**వట్‌పల్లి(అందోల్):** వట్‌పల్లి మండల కేంద్రం నుంచి దుద్యాల వెళ్లే బీటీ రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. 3.29 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి 2021లో రూ.171.86 కోట్లు మంజూరయ్యాయి. దీంతో అప్పట్లో టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి 0.46 కిలోమీటర్ల దూరం సీసీ రోడ్డు పనులు పూర్తిచేసి మిగతా 2.83 కిలోమీటర్ల దూరం రోడ్డుపై కంకరవేసి వదిలేయడంతో కంకర రోడ్డుపై ప్రయాణం ప్రాణసంకటంగా మారడంతో ఇటీవల «ఎన్నాళ్లీ నత్తనడక» శీర్షికతో సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన సదరు కాంట్రాక్టరు సోమవారం పనులు ప్రారంభించాడు. సాక్షి కథనంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వరము చైర్మన్ వీరారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు నర్సింలు, పీఏసీఎస్ డైరెక్టర్ బుద్ధిరెడ్డి, సర్పంచ్ ఖయ్యూం, శంకరయ్య, నాయకులు బస్వరాజ్, నర్సింలు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

### మండల కేంద్రాల్లో ఓటరు నమోదు కేంద్రాలు

**నారాయణఖేడ్:** ఓటర్ల నమోదు, ఓటరుజాబితాల్లో మార్పులు చేర్పులకుగాను దరఖాస్తులు స్వీకరించేందుకు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో మూడు చొప్పున అదనంగా ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు నారాయణఖేడ్ ఆర్డీఓ వెంకటేశ్ తెలిపారు. నారాయణఖేడ్ జంట గ్రామం మంగల్‌పేట్‌లోని కొత్త బస్టాండ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. తహశీల్దార్ దేవిదాస్, సీనియర్ అసిస్టెంట్ రాజుపటేల్, ఆర్ఐ శ్యాంరావుపటేల్, ఆర్టీసీ పీఆర్వో పాండు, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

### సస్యరక్షణతో అధిక లాభాలు

**వట్‌పల్లి(అందోల్):** పంటల సాగులో సస్యరక్షణతో అధిక లాభాలు వస్తాయని సంగుపేట ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ సరిత అన్నారు. సోమవారం అందోల్ మండల పరిధిలోని అల్మాయిపేటలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కేంద్రం విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక తులనం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలానుగుణంగా పంటలు వేస్తూ భూములకు తగ్గ సేద్యాన్ని చేయాలన్నారు. వాతావరణ పరిస్థితులు వచ్చే తెగుళ్ల తదితర వనరులను రైతులకు చూపించారు. వ్యవసాయంపై మేళకువలను ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో ఏఈఓ విజయరత్న, నాయకులు రవిశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు
- మహాధర్నాను జయప్రదం చేయాలని పిలుపు

**సదాశివపేట(సంగారెడ్డి):** సీపీఎస్ రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న నిర్వహించనున్న చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రచార జీపుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పలు మార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్నాకు ఉపాధ్యాయులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు సింహాచలం, విజయానంద్, శంకర్, సుచరిత, సంజీవ్, రామిరెడ్డి, రవీందర్, శ్రీనివాసరెడ్డి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మహాధర్నా వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ**

**రామచంద్రాపురం(పటాన్‌చెరు):** విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్న చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు సాయిలు, శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.సోమవారం రామచంద్రాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మహాధర్నా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సింహాచలం, విజయనంద్, రవీందర్, డేనియల్ పాల్గొన్నారు.



కంది: కొలంపేటలో మహాధర్నా వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



సదాశివపేటలో మహాధర్నా వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

**మనూరు(నారాయణఖేడ్):** పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారించాలని వచ్చేనెల సెప్టెంబరు 1 తేదిన నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఉపాధ్యాయ సంఘం యూఎస్‌పీసీ నాయకులు నాగారం శ్రీనివాస్ అన్నారు. సోమవారం మనూరు ఉన్నత పాఠశాలల్లో మహాధర్నా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కంబపురం అశోక్, పాండురంగారెడ్డి, కిషన్‌రావు, కాశీనాథ్‌జా

**మహాధర్నాను విజయవంతం చేయాలి**

**కంది(సంగారెడ్డి):** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా నాయకులు సాయిలు, శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ప్రచార జీపుయాత్ర సోమవారం కంది మండలంలోని మామిడిపల్లి, కొలంపేట్ ప్రభుత్వ పాఠశాలలకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. గడువు ముగిసినందునా పీఆర్సీ కమిటీ వేయాలన్నారు. కేజీబీవీ, రెసిడెన్షియల్, మోడల్ స్కూల్ టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూఎస్‌పీసీ నాయకులు సింహాచలం, విజయానంద్, శంకర్, జగన్మోహన్, నారాయణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.